ప్రజలు సర్వేకు సహకరించాలి : కలెక్టర్

సర్వేలో వివరాలు నమోదు చేసుకుంటున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి రూరల్, నవంబర్ 24 : జిల్లాలోని ప్రజలు కుటుంబ సమగ్ర సమాచారం అందించి, సర్వేకు సహకరించాలని కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు. మంజూర్‌నగర్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం కలెక్టర్ సర్వేలో తమ వివరాలు నమోదు చేసుకున్నారు. సర్వే ప్రక్రియలో భాగంగా ఎన్యూమరేటర్ ఆలూరి రమేశ్ కలెక్టర్ కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సర్వే ప్రక్రియ దాదాపు పూర్తి కావొచ్చిందని తెలిపారు.

డేటా ఎంట్రీ త్వరగా పూర్తి చేయాలి

మహదేవపూర్ : సమగ్ర కుటుంబ సర్వే ఆన్‌లైన్ డేటా ఎంట్రీని త్వరగా పూర్తి చేయాలని ఆపరేటర్లకు తహసీల్దార్ ప్రహ్లాద్‌రాథోడ్ సూచించారు. ఆదివారం మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో జరుగుతున్న డేటా ఎంట్రీ ప్రక్రియను ఆయన పరిశీలించి, సిబ్బందికి సూచనలు చేశారు. ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తలు పాటించాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు రమేశ్, రెడ్డి అంజలిరెడ్డి, సతీశ్ సృజన్, మహేశ్ పాల్గొన్నారు.

ఘనంగా సత్యనారాయణస్వామి వ్రతాలు

ఏటూరునాగారం : వ్రతాల్లో పాల్గొన్న భక్తులు

ఏటూరునాగారం/కాటారం, నవంబర్ 24 : ఏటూరునాగారం మండలంలోని సాయిబాబా ఆలయంలో ఆదివారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలను నిర్వహించారు. ఆలయంలోని ఫంక్షన్‌హాల్‌లో 30 మంది దంపతులు పాల్గొనగా పది పూజా పీఠాలను ఏర్పాటు చేశారు. అనంతరం ప్రసాద వితరణ, అన్న సంతర్పణ చేపట్టారు. అర్చకులు భాను ప్రకాశ్‌శర్మ, ఆలయ కమిటీ అధ్యక్షుడు పెండ్యాల ప్రభాకర్, కార్యదర్శి గంజి రమేశ్, ఉపాధ్యక్షుడు బచ్చు సతీశ్, కోశాధికారి వెంకట్రావు, లక్ష్మణ్, పర్వతాల కుమారస్వామి, సిరిపురం చంద్రశేఖర్ పాల్గొన్నారు. అలాగే, కాటారం మండలంలోని మేడిపల్లి అటవీప్రాంతంలోని ఉసిరిక వనంలో మండలకేంద్రానికి చెందిన పలువురు వర్తక సంఘం వ్యాపారస్తులు సామూహిక సత్యనారాయణ వ్రతాలు, కార్తీక వనభోజనాలు చేశారు. పండితుడు నిఖీల్‌కు దీపదానం చేశారు. కార్యక్రమంలో వ్యాపారులు లచ్చిరెడ్డి, లక్ష్మీనారాయణ, వీరారెడ్డి, తిరుపతి, మల్లారెడ్డి, వెంకన్న, బాపు రెడ్డి పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఎన్‌ఎంఎంఎస్‌ఎస్ పరీక్ష

విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి పంపిస్తున్న అధికారులు

భూపాలపల్లి రూరల్, నవంబర్ 24 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రెండు పరీక్ష కేంద్రాల్లో ఆదివారం నిర్వహించిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్, జిల్లా ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మండల రవీందర్ రెడ్డి తెలిపారు. డీఈవో రాజేందర్ పరీక్ష కేంద్రాలను సందర్శించి, నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాటారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 202 విద్యార్థులకు గాను 194 మంది పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. అలాగే, భూపాలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల 232 మంది విద్యార్థులకు గాను 217 మంది రాసినట్లు వివరించారు. కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్లు ఎన్ లక్ష్మీప్రసన్న, జే ఉమారాణి, డిపార్ట్‌మెంటల్ అధికారులు ఎం పురుషోత్తంరెడ్డి, ఎండీ అఫ్రోజ్ అహ్మద్, సీనియర్ అసిస్టెంట్ గౌసుద్దీన్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు నాగజ్యోతి పరామర్శ

మృతుడి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాగజ్యోతి

ములుగురూరల్, నవంబర్ 24 : మండలంలో పలువురు బాధిత కుటుంబాను జడ్పీ మాజీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి ఆదివారం పరామర్శించారు. కనకం సాంబయ్య గుండెపోటుతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. అలాగే, పొట్లాపురంలో రాజ్‌కుమార్, చింతకుంటలో చెంచు లక్ష్మి, ఇంచర్లలో నూనె లక్ష్మి, మాదాసు మొగిలి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను సైతం నాగజ్యోతి పరామర్శించారు. అలాగే, ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్న పొట్లాపూర్ మాజీ సర్పంచ్ తల్లిని సైతం ఆమె పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. నాగజ్యోతి వెంట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్, నాయకులు భూక్యా మురళి, సానికొమ్ము ఆదిరెడ్డి, రాజయ్య, రాంబాబు, శ్రీనివాస్, కోటి, ఉమారెడ్డి, మహేశ్, అనిల్, నగేశ్, సాగర్, స్వరూప ఉన్నారు.

ఆరోగ్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం

- బీఆర్‌ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు
- శంకరాజుపల్లిలో మెగా వైద్య శిబిరం
- 30మంది వైద్యులతో 3వేల మందికి పరీక్షలు

వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

ఓపీని పరీక్షిస్తున్న లక్ష్మీనర్సింహారావు, నాగజ్యోతి

ఏటూరునాగారం, నవంబర్ 24 : ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే గ్రామాలు సంపూర్ణ అభివృద్ధి సాధిస్తాయని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, రోటరీ క్లబ్ సభ్యుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు అన్నారు. మండలంలోని శంకరాజుపల్లి గ్రామంలో ఆదివారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. శిబిరాన్ని ప్రారంభించిన లక్ష్మీనర్సింహారావు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనారోగ్యానికి గురైన వారు వెంటనే చికిత్స పొందాలన్నారు. నిరుపేద వర్గాలకు చెందిన వారికి వైద్యం అందించేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. జడ్పీ మాజీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి మాట్లాడుతూ లక్ష్మీనర్సింహారావు ప్రజల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ఎంతో మంది అనారోగ్యంతో వైద్యశాలకు వెళ్లిన వారికి అండగా నిలిచారన్నారు. రోటరీ క్లబ్ వైద్యులు వచ్చి ఈ ప్రాంతంలో ఉచిత సేవలు అందించడం సంతోషకరమన్నారు. అవసరమైన శస్త్రచికిత్సలు కూడా తక్కువ ఖర్చుతో చేసేందుకు వైద్యులు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. కాగా, శిబిరంలో సుమారు 30 మంది ప్రత్యేక వైద్య నిపుణులు పాల్గొన్నారు. మండలంలోని సమీప గ్రామాలకు చెందిన 3 వేల మందికి వైద్య పరీక్షలు చేసి, మందులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ కాకులమర్రి ప్రవీణ్‌కుమార్, సభ్యులు ప్రదీప్‌రావు, గోవింద్‌నాయక్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, నాయకులు తుమ్మ మల్లారెడ్డి, వలిబాబా, తాడూరి రఘు, అల్లి శ్రీనివాస్, మాదిరి రామయ్య, చిన్ని కృష్ణ, ఖలీల్, కోట నర్సింహులు, బాసాని శేఖర్, జాడి భోజారావు, మెడికల్ షాపు అసోసియేషన్ అధ్యక్షుడు అజ్మత్ ఖాన్, వైద్యులు శరత్, విజయ్‌కుమార్, నరేశ్, సతీశ్, ప్రసాద్, సుధాకర్, రాజేశ్వర్‌రెడ్డి, ఉత్తమ్, లక్ష్మణ్, దివ్యధాత్రి, శ్రీపాల్, చరణ్, ప్రతీక్‌రెడ్డి, నేహ, ప్రశాంతి, మోహన్, ఉదయ్‌భాస్కర్, అర్చన, గాయత్రి, ఐశ్వర్య తదితరులు పాల్గొన్నారు.

'దేని కోసం కాంగ్రెస్ విజయోత్సవాలు?'

ములుగురూరల్, నవంబర్ 24 : తెలంగాణలోని పాఠశాలలు, కళాశాలల్లో కాంగ్రెస్ విజయోత్సవాలు జరుపాలని ముఖ్యమంత్రి అనడం సరికాదని, ఈ వేడుకలు దేనికోసమని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాయంచు నాగరాజు ప్రశ్నించారు. ఆదివారం ములుగులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఏం చేశారని ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. నిరుద్యోగ భృతి, ఆడపిల్లలకు స్కూటీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉద్యోగ నోటిఫికేషన్, ఇంటర్నేషనల్ స్కూల్స్, విద్యార్థులకు రూ.5లక్షల భరోసా కార్డు, కోచింగ్ ఫీజు ఫ్రీ లాంటివి ఇచ్చినందుకా? అని ఎద్దేవా చేశారు. చిత్తశుద్ధి ఉంటే వీటన్నింటనీ అందించాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చక పోతే కాంగ్రెస్‌ను ప్రజలు బొంద పెట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. సమావేశంలో దుగ్గినేని బాను, మహేశ్, విక్రాంత్, ప్రశాంత్, దిలీప్, వంశీ పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కృష్ణ కాలనీ, నవంబర్ 24 : శాంతినికేతన్ విద్యాలయంలో 2006–07 విద్యా సంవత్సరంలో 10వ తరగతి విద్యనభ్యసించిన విద్యార్థులు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ అయిత కరుణాకర్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా, డైరెక్టర్లు జగన్మోహన్‌రెడ్డి, మధుకర్, సంపత్‌రెడ్డి, సత్యనారాయణతో పాటు ఉపాధ్యాయులు, సుమారు 80 మంది విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకొని ఆనందపడ్డారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బండి తిరుపతి, కుమార్, ప్రసాద్, సుజాత, జుబేదా, అనంతలక్ష్మి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

మల్లూరులో ఖమ్మం జడ్జి పూజలు

జడ్జీ దంపతులను ఆశీర్వదిస్తున్న అర్చకులు

మంగపేట, నవంబర్ 24 : మండలంలోని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీ నర్సింహస్వామి దేవస్థానంలో ఖమ్మం జడ్జి జీ రాజగోపాల్ దంపతులు ఆదివారం ప్రత్యే క పూజలు చేశారు. దైవ దర్శనానికి వచ్చిన వారికి అర్చకులు స్వాగతం పలికి, స్వామి వారి శేష వస్త్రాలతో ఆశీర్వదించారు. ఆలయ విశిష్టతను వివరించారు.

'నిబంధనల ప్రకారమే ధాన్యాన్ని దింపుకుంటాం'

ములుగు, నవంబర్24(నమస్తేతెలంగాణ) : ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారమే రైతులు పండించిన ధాన్యాన్ని మిల్లుల్లో దింపుకుంటున్నామని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వస్తున్న ఆరోపణలు అవాస్తమన్నారు. రైతులు నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించి రైస్ మిల్లర్లకు సహకరించాలని కోరారు. సన్నధాన్యంలో 14నుంచి 17శాతం లోపు తేమ శాతం ఉన్నప్పుడే కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించాలని తెలిపారు. క్వింటా వడ్లకు 67కిలోల బియ్యాన్ని అందించాలనే ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయని, ప్రస్తుతం 60కేజీల బియ్యం రావడమే కష్టతరమని, అలాంటిది 67 కిలోలు ఎలా అందించాలో అర్థం కాని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో రైస్ మిల్లర్ల సమస్యలను రైతులు, అధికారులు అర్థం చేసుకొని నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించేలా చూడాలని కోరారు. జిల్లాలోని రైతులకు మిల్లర్ల ద్వారా సమస్య ఉంటే 9948291816కు కాల్ చేస్తే పరిష్కారానికి వెంటనే కృషి చేస్తానని బాదం ప్రవీణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వసతులు కల్పించండి మహాప్రభో

గణపురం, నవంబర్ 24 : తమ కాలనీకి తాగునీరు, కరెంటు సరఫరా, రహదారి లేక 15 ఏళ్లుగా ఇబ్బందులను పడుతున్నామని కాలనీ ప్రజలు ఎండీ సుల్తాన్ బీ, పొడాల కృష్ణస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు గణపురం మండలం బుద్దారం గ్రామంలో ప్రతి ఇంటికి నల్లా, విద్యుత్ కనెక్షన్లు, రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతూ పంచాయతీ సిబ్బందికి ఆదివారం సీఐటీయూ నాయకులు దాసరి నితీశ్, నర్సింగ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు.

ఈ సందర్భంగా సుల్తాన్ బీ, కృష్ణ స్వామి మాట్లాడుతూ గ్రామంలో ఇంటింటికీ నల్లా కనెక్షన్, రోడ్డు, విద్యుత్ సదుపాయాలు కల్పించాలని కోరారు. సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించకపోతే ఎంపీడీవో, కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.

వాహనాల తనిఖీ

వెంకటాపురం(నూగూరు)/కాటారం, నవంబర్2 4 : వెంకటాపురం మండలం ఇదిర గ్రామ శివారుల్లో పోలీసులు ఆదివారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఎస్సై కొప్పుల తిరుపతిరావు, సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం నుంచి వాజేడు మండలానికి వచ్చే పోయే వాహనాలను పరిశీలించారు. అనుమానిత వ్యక్తుల వివరాలను సేకరించి పంపించారు. అలాగే, కాటారం మండలకేంద్రంలో ఎస్సై అభినవ్ వాహనాలను తనిఖీ చేశారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు : డీఎస్పీ

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ

భూపాలపల్లి రూరల్, నవంబర్ 24 : మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుపడితే చర్యలు తీసుకుంటామని భూ పాలపల్లి డీఎస్పీ సంపత్ రావు హెచ్చరించారు. ఆదివారం డీఎస్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడుపవద్దని సూచించారు. శనివారం డివిజన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 65 మందిని పట్టుకొని మేజిస్ట్రేట్ ఎదుట ప్రవేశ పెట్టినట్లు పేర్కొన్నారు. అందులో 9 మందికి 2 రోజుల జైలు శిక్ష, 56 మందికి జరిమానా విధించినట్లు డీఎస్పీ వివరించారు. కార్యక్రమంలో భూపాలపల్లి సీఐ నరేష్‌కుమార్, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

కాళేశ్వరంలో స్వామి వారి దర్శనానికి బారులుతీరిన భక్తులు

కాళేశ్వరానికి పోటెత్తిన భక్తజనం

కాళేశ్వరం, నవంబర్ 24 : పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం దేవస్థానానికి భక్తజనం పోటెత్తింది. కార్తీక మాసంలో ఆదివారం సెలవు దినం కావడంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది సంఖ్యలో భక్తులు కాళేశ్వరానికి తరలివచ్చారు. త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించి, అనంతరం స్వామివారి దర్శనం చేసుకున్నారు. కాగా, వసతుల కల్పనలో అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

తాటి చెట్టు పై నుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

గణపురం, నవంబర్ 24 : మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు మోటపోతుల ప్రశాంత్ గౌడ్ (32) తాటి చెట్టు మీది నుంచి పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. ఆదివారం వృత్తిలో భాగంగా ప్రశాంత్ తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడ్డాడు. దీంతో తోటి కార్మికులు అతడిని భూపాలపల్లి దవాఖానకు తరలించారు. ప్రశాంత్ కాలు విరిగినట్లు తెలిపారు. అతడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం అధ్యక్షుడు మాదాసు రవి, మాజీ అధ్యక్షుడు కుమార్, మామిండ్ల వెంకటేశ్వర్లు, మార్క కొమురయ్య, ఆరెల్లి శంకర్‌గౌడ్ కోరారు.

లారీ యజమానుల సంఘం కార్యవర్గం

బొడ్డు పోచమల్లు

కాటారం, నవంబర్ 24 : కాటారం, మహముత్తారం మండలాల చెన్నకేశవ లారీ యజమానుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొడ్డు పోచమల్లు, ప్రధాన కార్యదర్శిగా బద్రి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా తూడి భాస్కర్‌రెడ్డి, కార్యదర్శిగా చేకూర్తి జెల్మయ్య, కోశాధికారిగా చల్ల సతీశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

విద్యార్థులతో అధికారులు

విద్యార్థులకు క్రీడా పోటీలు

ములుగురూరల్, నవంబర్ 24 : వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సంక్షేమ భవనంలో క్రీడా, సాంస్కృతిక పోటీలను నిర్వహించారు. బీసీ హాస్టల్‌కు చెందిన విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబర్చారు. విజేతలుగా నిలిచిన వారికి ఆ శాఖ జిల్లా అధికారి రవీందర్‌రెడ్డి బహుమతులను అందజేశారు.

నేతకానీల సమస్యలు పరిష్కరించాలి

ఏటూరునాగారం, నవంబర్ 24 : నేతకాని కులస్తుల సమస్యలు పరిష్కరించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిన్ని కృష్ణ కోరారు. ఈ మేరకు మండలంలోని రొయ్యూరులోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని ఆదివారం అందచేశారు. కార్యక్రమంలో నాయకులు గోగు మల్లయ్య, సోదారి రమేశ్, నర్సింహారావు, వెంకటయ్య, మూగన్న, దుర్గం సంపత్, మల్లయ్య, తిరుపతి, సోదారి రామయ్య పాల్గొన్నారు.

రైతు ధర్నాకు హాజరు కావాలి

ములుగురూరల్, నవంబర్ 24 : గిరిజనులు, ఆదివాసీలు, దళితులపై జరుగుతున్న దాడులకు నిరసనగా సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే రైతు ధర్నాకు ములుగు జిల్లా బీఆర్‌ఎస్ నాయకులు హాజరు కావాలని పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కేటీఆర్ అధ్యక్షతన జరిగే ధర్నాకు బీఆర్‌ఎస్ నాయకులతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా బొమ్మ రంజిత్ గౌడ్

కృష్ణకాలనీ/భూపాలపల్లి రూరల్, నవంబర్ 24: బీసీ సంక్షేమ సంఘం విద్యార్థి విభాగం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా భూపాలపల్లి మండలంలోని గోర్లవీడు గ్రామానికి చెందిన బొమ్మ రంజిత్ గౌడ్‌ను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య నియమించారు. ఈ సందర్భంగా రంజిత్ గౌడ్ మాట్లాడుతూ బీసీ విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా పోరాడుతానన్నారు. ఈ అవకాశం కల్పించిన ఆర్ కృష్ణయ్య, పులి శ్రీనివాస్‌గౌడ్, బుట్టి శ్యాయదేవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

దగ్ధమైన ఇల్లు

వెంకటాపురం(నూగూరు), నవంబర్ 24 : మండల పరిధిలోని చొక్కాల గ్రామంలో ఆదివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామంలోని మచ్చ రవితేజ ఇంట్లో ఎవరు లేని సమయంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు అంటుకున్నాయి. గమనించిన గ్రామస్తులు మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. బాధితుడికి సుమారు రూ.లక్ష వరకు ఆస్తి నష్టం జరిగినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.

అదుపు తప్పి కారు బోల్తా

గణపురం, నవంబర్ 24 : వేగంగా వెళ్తున్న కారు అదుపుతప్పి రోడ్డు పక్కన విద్యుత్ స్తంభానికి ఢీకొని బోల్తాపడిన ఘటన మండలంలోని గాంధీనగర్‌లో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మహారాష్ట్రలోని అంకీసాకు చెందిన ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వరంగల్ నుంచి మండల కేంద్రానికి కారులో బయలుదేరారు. ఈ క్రమంలో మండల పరిధిలోని గాంధీనగర్ చివరన రోడ్డుపై ఏర్పడ్డ గుంతలను గమనించక పోవడంతో ప్రమాదవశాత్తు కారు అదుపుతప్పి రోడ్డు పక్కనున్న విద్యుత్ స్తంభానికి ఢీకొట్టి, బోల్తా పడింది. ప్రమాద సమయంలో కారులోని ఎయిర్ బెలూన్స్ తెరచుకోవడంతో అందులో ప్రయాణిస్తున్న వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వారిని వరంగల్‌లోని హాస్పిటల్‌కు తరలించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

CHANGE OF NAME

★I, MOHAMMED IMTIAZ ALI (Old Name) H.No: 3-4-582, Sudhanagar Street, Hanamkonda. Dist Pin-506001. TG, Here by declare that. I have changed my name MOHD IMTIAZ ALI (New Name) for all purpose.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

ప్రాథమిక దశలోనే క్యాన్సర్‌ను గుర్తించాలి

మంత్రి సీతక్క

క్యాన్సర్ పరీక్షను పరిశీలిస్తున్న మంత్రి సీతక్క

ఏటూరునాగారం/తాడ్వాయి, నవంబర్ 24 : క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే ప్రమాదం నుంచి బయటపడే అవకాశాలు ఉన్నాయని పంచాయతీ రాజ్, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క అన్నారు. మండల కేంద్రంలోని గిరిజన భవన్‌లో ఆదివారం గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని మంత్రి సీతక్క ప్రారంభించి మాట్లాడారు. ముందస్తు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని రాష్ట్రంలో తొలిసారిగా ములుగు జిల్లాలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ప్రతి మహిళా తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి కే శిరీష, జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, సీడీపీవోలు ప్రేమలత, మల్లీశ్వరి, గ్రేస్ సంస్థ ప్రతినిధులు, డాక్టర్లు, మెడికల్ టెక్నీషియన్లు, ఏటూరునాగారం, మంగపేట, తాడ్వాయి, కన్నాయిగూడెం, తదితర మండలాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

అంతకుముందు మండలంలోని చిన్నబోయినపల్లిలో జాతీయ రహదారి పై ఏర్పాటు చేసిన సెంట్రల్ లైట్లను మంత్రి సీతక్క ప్రారంభించారు. డివైడర్ల మ ధ్యలో మొక్కలను నాటి నీళ్లు పోశారు. కార్యక్రమం లో కలెక్టర్ టీఎస్ దివాకర, డీపీవో దేవరాజ్, ఎంపీడీవో సుమనవాణి, ఎంపీవో శ్రీధర్‌రా వు పాల్గొన్నారు. కాగా, తాడ్వాయి నుంచి చి న్నబోయినపల్లికి వెళ్లే జాతీయ రహదారిపై మ ధ్యాహ్నం రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి గాయపడగా మంత్రి సీతక్క స్పందించి, బాధితుడిని ఏటూరునాగారం దవాఖానకు తరలించారు.

మాలల సింహ గర్జన విజయవంతం చేయాలి

కృష్ణకాలనీ : పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాల కమ్యూనిటీ నాయకులు

కృష్ణ కాలనీ/ములుగు రూరల్/ కాళేశ్వరం, నవంబర్ 24 : హైదరాబాద్‌లో డిసెంబర్ 1న నిర్వహించే మాలల సింహగర్జన మహాసభను విజయవంతం చేయాలని మాల కమ్యూనిటీ భూపాలపల్లి జిల్లా టీం కన్వీనర్, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అర్బన్ అధ్యక్షుడు కన్వీనర్ జోగుల సమ్మయ్య పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలనీ అంబేద్కర్ స్టేడియంలో మాల కమ్యూనిటీ అన్ని గనులు, శాఖల ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. అనంతరం మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లా సెక్రటరీ నక్క తిరుపతి, కృష్ణ, సోతుకు సమ్మన్న, లక్ష్మీనారాయణ, పర్ష శ్రీనివాస్, బయ్యన మహేందర్, తొగరి బాబురావు, గంధం సంతోష్, గీస సాజన్, సోతుకు ప్రవీణ్ కుమార్, రాదండి శ్రీనివాస్, గంధం కుమార్, శీలం రాజు, దార రాజయ్య, జిమ్ సమ్మన్న, కుమార్, సపోర్ట్ మెన్ దాసరి శ్రీనివాస్, రాపూరి రాంబాబు పాల్గొన్నారు. అలాగే, కాళేశ్వరంలో జరిగిన సమావేశంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్‌గా బందెల శ్రీనివాస్, కోకన్వీనర్లుగా బందెల రాములు, కోల రమేశ్, రేవెళ్లి సతీశ్, బండి శ్రీనివాస్, నీలం శ్రీకాంత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని కోరారు. నాయకులు బుర్రి శివ రాజు, ప్రభాకర్, రేవెళ్లి నాగరాజు, మాదరి మధు, రాజ బాపు పాల్గొన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో మాలల ఐక్య వేదిక నాయకులు సింహ గర్జన పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లా కోకన్వీనర్ గుండాల రఘు, నాయకులు జనార్దన్, రాజబాబు, నారాయణ, కిరణ్ పాల్గొన్నారు.

కాపులు అన్ని రంగాల్లో రాణించాలి

ఆత్మీయ సమ్మేళనంలో మున్నూరు కాపు సంఘం నాయకులు

వెంకటాపురం(నూగూరు), నవంబర్24 : మున్నూరు కాపులు అన్ని రంగాల్లో రాణించాలని భద్రాచలం, ములుగు నియోజకవర్గాల ఇన్‌చార్జిలు దనసనేని వెంకటేశ్వర్లు, పిట్టల మధుసూదన్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పాలెం ప్రాజెక్టు సమీపంలో మున్నూరు కాపుల ఆ త్మీయ సమ్మేళనంలో భాగంగా వన భోజనాల కార్యక్రమం చేపట్టారు. ముందుగా ఉసిరి చె ట్టుకు మహిళలు పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు పిన్నింటి రాజశేఖర్, జ క్కుల శ్యామ్, దాసరి నారాయణ, శనగల న ర్సింహారావు, కుసం సాంబ, బెజ్జల సతిబా బు, సుంకర రంగయ్యానాయుడు, మంచన నర్సింహారావు, పిల్లలా లీలారాణి, బెజ్జణి పూ ర్ణ, జొన్నల నాగేశ్వర్‌రావు, పిల్లరశెట్టి మురళీ, తాటి శ్రావణ్ పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

ములుగురూరల్, నవంబర్ 24 : రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ, ఉద్యోగులు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, లేని పక్షంలో ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పర్వతరెడ్డి అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆదివారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను పరిష్కరించాలన్నారు. ఉద్యోగులకు అందించాల్సిన డీఏలను వెంటనే ప్రకటించి కొత్త పెన్షన్‌లను రద్దు చేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలన్నా రు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు సతీశ్‌కుమార్, కార్యదర్శి మధుసూదన్ పాల్గొన్నారు.

కార్తీకమాస వన భోజనాలు

వన భోజనాల్లో శ్రీకృష్ణ కాలనీవాసులు

గణపురం, నవంబర్ 24 : కార్తీక మా సం పూర్తవుతున్న సందర్భంలో ఆదివారం మండలంలో ని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీకృష్ణ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కాలనీవాసులు కుటుంబ సమేతంగా వనభోజనాలకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా తులసీ చెట్టుకు పూజలు నిర్వహించి, ఉసిరి దీపాలను వెలిగించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొత్త పద్మ వెంకన్న దంపతులు, నరహరి మధుసూదన్‌రెడ్డి లక్ష్మి, రావుల రాజిరెడ్డి రత్నమాల, ఆవుల శంకర్ ప్రమీల, అరె సాంబ శివ రెడ్డి సరళ, ఉమ్మల్ల రవీందర్ పద్మ, రెబ్బ శ్రీకాంత్ రాధిక, మండల సంతోష్ సంధ్య, గంగరాజు స్రవంతి, మహేష్ స్వప్న, కోటిలింగాల చారి జ్యోతి, కోటి రాధిక, శ్రీధర్ మమత, నరసింగం సృజన, బోల్ల సమ్మయ్య రమ, సతీష్ రమ దంపతులు హాజరయ్యారు.

బాలుడి వైద్యానికి జ్వాలా ట్రస్టు సాయం

ఆర్థిక సాయం అందిస్తున్న ట్రస్టు బృందం

మంగపేట, నవంబర్ 24 : మండలంలోని కమలాపురానికి చెందిన బాలుడు భూక్యా విష్ణేశ్వర్‌కు జ్వరం సోకి ప్లేట్‌లెట్స్ పడిపోవడంతో వైద్య ఖర్చుల కోసం కుటుంబ సభ్యులు ఇబ్బంది పడుతుండగా జ్వాలా ట్రస్టు వాట్సాప్ గ్రూపు ద్వారా పలువురు దాతల నుంచి రూ.10వేలు సేకరించి అందజేసింది. అలాగే, వరంగల్‌కు చెందిన యువ నేతాజీ ఫౌండేషన్ సభ్యుడు గజ్జల సుమన్ ద్వారా రూ.6200 సాయం రాగా, వాటిని కూడా బాలుడి వైద్యం కోసం అందజేశామని జ్వాలా ట్రస్టు అధ్యక్షుడు కోడెల నరేశ్ తెలిపారు. ఉపాధ్యక్షుడు కస్ప ముకుందం, కోశాధికారి కొండపర్తి నగేశ్, గౌరవ సలహాదారులు బండపల్లి రవి, సయ్యద్ బాబా పాల్గొన్నారు.

ఆదివాసీ సంక్షేమ పరిషత్ నూతన కమిటీ ఎన్నిక

ఆదివాసీ సంక్షేమ పరిషత్ నూతన కమిటీ సభ్యులు

మంగపేట, నవంబర్ 24 : ఆదివాసీ సంక్షేమ పరిషత్ నూతన కమిటీని ఆదివారం జిల్లా అధ్యక్షుడు పర్షిక సతీశ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ధనసరి రాజేశ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కుర్సం శివశంకర్, ప్రధాన కార్యదర్శిగా సున్నం నర్సింహారావు, ఉపాధ్యక్షుడిగా పర్షిక రామారావు, కార్యదర్శిగా పర్షిక రమాదేవి, కోశాధికారిగా కుర్సం సాయి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు తాటి సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆగబోయిన ప్రశాంత్, ములుగు జిల్లా ఏవీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బోదెబోయిన సురేశ్, వాజేడు మండల ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ, వెంకటాపురం మండల ఉపాధ్యక్షుడు తాటి రాంబాబు, పున్నయ్య, వెంకటేశ్వర్లు, బాడిశ నరసింహారావు, పీ శీను, కే అశోక్, నాగమణి, రామలక్ష్మి పాల్గొన్నారు.